ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 222 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 19 నవంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు



**హైదరాబాద్, నవంబర్ 18 (ప్రభాత ఉదయం):** టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు పేపర్లకు కలిపి మొత్తంగా 50 శాతం మందే హాజరయ్యారు. పేపర్1 పరీక్షకు 51.1 శాతం, పేపర్ 2 పరీక్షకు 50.7శాతం హాజరు కాగా, సోమవారం నిర్వహించిన పేపర్ 3కి 50.24 శాతం మంది హాజరైనట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 71.30 శాతం మంది హాజరు కాగా, అత్యల్పంగా వరంగల్ జిల్లాలో 49.93 శాతం మంది హాజరయ్యారు. ఈ గ్రూప్-3 నోటిఫికేషన్ ద్వారా 1363 పోస్టులను భర్తీ చేయనున్నారు.

## మహారాష్ట్రను దోచుకునేందుకు
# పెద్ద ప్లాన్

**ఇద్దరు గుజరాతీలను నమ్మకుంటే జరిగేది అదే**
**తెలంగాణలో అన్ని గ్యారెంటీలు అమలు చేస్తున్నాం**
**ఇక్కడా కాంగ్రెస్ కూటమి గెలిస్తే పథకాల అమలు**
**పుణెలో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి**

**పుణె, నవంబర్ 18 (ప్రభాత ఉదయం):** ఇద్దరు గుజరాతీలు దేశంలోనే రెండో అతిపెద్ద రాష్ట్రమైన మహారాష్ట్రను దోచుకునేందుకు ప్లాన్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 11 ఏండ్లలో మహారాష్ట్రకు మోదీ సర్కారు చేసిందేవిరీ లేదని అన్నారు. ఒకప్పుడు అంబానీ, అదాని కోసం పనిచేసేవారని, ఇప్పుడు కేవలం అదానీ కోసమే పనిచేస్తున్నారంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ లలో గ్యారెంటీలన్నీ అమలు చేశామని పునరుద్ఘాటించారు. మహారాష్ట్ర ప్రచారంలో భాగంగా పుణెలో ఆయన విరీడియాతో మాట్లాడారు. దేశ ఆర్థిక రాజధాని ముంబై్ని అడ్డాగా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. మోదీ.. కోవర్ట్ ఆపరేషన్ తో మహారాష్ట్రను విద్రోహుల అడ్డాగా మార్చారని అన్నారు. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో ఓ కమిటీ ఏర్పాటు చేసి హైదరాబాద్ వస్తే తాను సచివాలయంలో కూర్చోబెట్టి ప్రతి విషయాన్ని గణాంకాలతో సహా వివరించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. తప్పని నిరూపిస్తే క్షమాపణ కోరుతానని అన్నారు. మోదీ ప్రధానమంత్రి అయ్యాక కార్పొరేట్ కంపెనీల అప్పులు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారని, తాము రైతులకు రుణమాఫీ చేస్తే బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని, శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌కు మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోదీకి గులాంగా మారారని ఆరోపించారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి ..మిగతా 2లో






## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మగిసిన ప్రచార హోరు

**జోరుగా ప్రచారం నిర్వహించిన కూటమి నేతలు**
**దుమారం రేపిన పత్రికా ప్రకటనలు**

**న్యూఢిల్లీ, నవంబర్ 18 (ప్రభాత ఉదయం):** మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ప్రచార హోరు ముగిసింది. గత కొద్దిరోజులుగా నాయకులు ప్రచారాన్ని హోరెత్తించారు. రాత్రి, పగలు తేడా లేకుండా అభ్యర్థులంతా ఓటర్లను దర్శనం చేసుకున్నారు. ఇక ప్రధాని మోడీ దగ్గర నుంచి కేంద్రమంత్రులు వరకు ప్రచారం నిర్వహించారు. అలాగే రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, ఇండియా కూటమిలోని ముఖ్యనాయకులంతా ప్రచారం చేపట్టారు. ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి నేతలంతా పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. మాటల తూటాలు పేల్చుకున్నారు. సోమవారంతో ప్రచారం ముగిసింది. ఇక పోలింగ్ మిగిలి ఉంది. ఇక చివరి రోజు పేపర్లలో వచ్చిన ప్రకటనలు కాకరేపాయి. కర్ణాటక ప్రభుత్వ పథకాలపై ఎన్డీఏ కూటమి ప్రకటనలు ఇచ్చింది. ఈ ..మిగతా 2లో

## ఆ ఇద్దరు తెలంగాణ రాజకీయాలను
# భ్రష్టు పట్టించారు.. కిషన్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్, నవంబర్ 18 (ప్రభాత ఉదయం):** సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ వర్క్ షాప్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 35 లక్షల సభ్యత్వం తెలంగాణలో పూర్తి అయిందన్నారు. ఈ నెల చివరి వరకు పోలింగ్ బూత్ కమిటీలు పూర్తి చేయాలన్నారు. సామరస్యంగా సంస్థాగత ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ బూత్ కమిటీ లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22 న ఢిల్లీలో జరిగే సమావేశంలో మండల, జిల్లా ..మిగతా 2లో



## ఫార్మా కంపెనీలపై
# సీఎంకు ఎందుకంత ప్రేమ

**జనాల కంటే మీకు ఫార్మా కంపెనీలే ముఖ్యమా?.. పోలీసుల వైఫల్యంతో లగచర్ల ఘటన**
**బాధితులతో ములాఖత్ అయిన బీజేపీ నాయకులు డీకే అరుణ, ఈటల రాజేందర్**

**హైదరాబాద్, నవంబర్ 18 (ప్రభాత ఉదయం):** ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ.. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు. లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి ..మిగతా 2లో





## నేడు వరంగల్‌లో
# విజయోత్సవ సభ

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**
**ఇదో మైలురాయి కానుందన్న మంత్రులు**

**వరంగల్, నవంబర్ 18 (ప్రభాత ఉదయం):** వరంగల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన విజయోత్సవ సభకు భారీఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభకు సంబంధించి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, శ్రీధర్ బాబులు దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. ఈ సభ కాంగ్రెస్ పాలనలో ఓ మైలురాయి అన్నారు. మహిళాశక్తి సదస్సుతో సత్తాచాటుతామని అన్నారు. మహిళలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని మంత్రులు అన్నారు. ఇకపోతే ఓరుగల్లుకు మహర్దశ వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటనకు ముందే నిధుల వరద పారింది. మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ, ..మిగతా 2లో

## దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

**సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవా?**
**లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు.. గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు**
**తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలి..భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటోంది**
**లగచర్ల ఘటన చిన్నదేమీ కాదు..ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**



**న్యూఢిల్లీ, నవంబర్ 18 (ప్రభాత ఉదయం):** మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. లగచర్ల బాధితులతో కలిసి ఆయన జాతీయ మానవహక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలని.. పేద గిరిజనుల భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రైవేటు వ్యక్తులతో కలిసి దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ జరుగుతుందని.. సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షకులమంటున్న రాహుల్ సీఎం నియోజకవర్గంలో దమనకాండ స్పందించాలన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారని.. గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారన్నారు.లగచర్ల ఘటనపై ప్రధాని మోదీ, రాహుల్, ఖర్గే ఎందుకు ..మిగతా 2లో

## మా భూములను వదిలేయాలి

**మా భూములు ఇచ్చేది లేదు**
**ఉన్న భూమి మొత్తం తీసుకుంటానంటే ఎలా?**
**భూములు పోయాక మేం ఎలా బ్రతకాలి?**
**మా ఇంట్లోనే భయపడుతూ బతుకుతున్నాం**
**లగచర్ల బాధితుల ఆవేదన**
**జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు**



**హైదరాబాద్, నవంబర్ 18 (ప్రభాత ఉదయం):** తమ భూములను వదిలేయాలని సీఎం రేవంత్ రెడ్డిని లగచర్ల ఫార్మా కంపెనీ బాధితులు విజ్ఞప్తి చేశారు. ఉన్న భూమి మొత్తం తీసుకుంటా అంటే ఎలా బతకాలని ప్రశ్నించారు.ఇంట్లో ఉండాలంటేనే భయం వేస్తోందని.. పోలీసులు ఎప్పుడు వచ్చి ఏం చేస్తారోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మా భూములు ఇచ్చేది లేదంటూ గత ..మిగతా 2లో

# ఘనంగా సాత్విక్ రెడ్డి, శ్రేయల వివాహం

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ పారిజాతం దంపతులు





నూతన వధూవరులు సాత్విక్ రెడ్డి, శ్రేయ లను ఆశీర్వదిస్తున్న సీఎం సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి దంపతులు .. నూతన వధువు వరులతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ పారిజాతం దంపతులు

హైదరాబాద్, నవంబర్ 18(ప్రభాత ఉదయం): అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి మేనల్లుడు కర్నూల్ కు చెందిన డాక్టర్ వంగాల లత రంగా రెడ్డి దంపతుల కుమారుడు సాత్విక్ రెడ్డి, శ్రేయల వివాహం హైదరాబాద్ నగర శివారు షామీర్ పేట్ లోని లియోనియా రిసార్ట్స్ లో ఘనంగా జరిగింది. సాత్విక్ రెడ్డి, శ్రేయల వివాహ వేడుకల్లో పలువురు ప్రముఖులు, నాయకులు, కుటుంబ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కొడంగల్ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి దంపతులు, మాజీ డిసిసిబి డైరెక్టర్ రావుల సురేంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ ధనరాజు రెడ్డి, డాక్టర్ ఇందిరా రెడ్డి,హరిత, అర్చన, గాయత్రి రిషికేశ్ రెడ్డి, కిరణ్ రెడ్డి, డాక్టర్ హరిన్ రెడ్డి, మాజీ కో-ఆపరేటివ్ డైరెక్టర్ మూలమల్ల చక్ర గిరి వర్ధన్ రెడ్డి,రజనీకాంత్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు జయంతి శివకేశవరెడ్డి, ప్రశాంతి,అనూష రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ముగిసిన ప్రచార హోరు

మొదటి పేజీ తరువాయి...

ప్రకటనలు చివరి రోజు తీవ్ర దుమారమే రేపాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న గ్యారంటీ పథకాలను మహారాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు జారీ చేసిందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఓట్ల కోసం ఆ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మహాయుతి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ధ్వంజమెత్తారు. మహాయుతి ప్రభుత్వంపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నామని చెప్పారు. నవంబర్ 20న మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే జార్ఖండ్‌లో నవంబర్ 13న తొలి విడత పోలింగ్ ముగిసింది. చివరి విడత బుధవారం జరగనుంది. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. ఫస్ట్ ఫేజ్‌లో 43 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరిగింది. మిగతా స్థానాలకు బుధవారం జరగనుంది. ఇక మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న విడుదల కానున్నాయి. రెండు రాష్ట్రాల్లో ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి పోటాపోటీగా తలపడ్డాయి. ఈసారి ప్రజలు ఎవరికి పట్టంకడతారో చూడాలి.మహారాష్ట్రలో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం.. చివరి రోజు మరింత వేడెక్కింది. ప్రత్యర్థుల వైఫల్యాలు ఇవేనంటూ అధికార, విపక్షాలు వార్తాపత్రికల్లో ఇచ్చిన ప్రకటనల రూపంలో వార్ కొనసాగింది. ఇదే సమయంలో కర్ణాటక పథకాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనలను సిద్ధరామయ్య ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. విపక్షాల హయాంలో చోటుచేసుకున్న ఘటనలతో మహాయుతి సంకీర్ణ ప్రభుత్వంలో భాగమైన భాజపా వార్తాపత్రికల్లో ప్రకటనలు ఇచ్చింది. ముంబయి ఉగ్రదాడులు మొదలు కొవిడ్ కిట్ కుంభకోణం వరకు అనేక అంశాలను ప్రస్తావించింది. పాల్ఘర్‌లో సాధువుల హత్య, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీబీఐ విచారణ నిలిపేసిన ఉద్ధవ్ ఠాక్రే, ముంబయి రైలు పేలుళ్లు, అంబానీ ఇంటికి బెదిరింపులు, అవినీతి ఆరోపణలతో పత్రికల్లో ప్రకటన ఇచ్చింది.

## నేడు వరంగల్‌లో విజయోత్సవ సభ

మొదటి పేజీ తరువాయి...

భూసేకరణ, విజన్-2041 వరంగల్ నూతన మాస్టర్ ప్లాన్‌ను ఆమోదిస్తూ ఆదివారం సాయంత్రం జీవో జారీ చేశారు. గత మూడేళ్లుగా నిధులు లేక పెండింగ్‌లో ఉన్న వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిపాలన భవన నిర్మాణానికి రూ.32.50 కోట్లు కేటాయించారు. ఐదు అంతస్తులు, ఆధునిక హంగులతో భవన నిర్మాణం చేపడతారు. ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటనపై గ్రేటర్ వరంగల్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ అప్రమత్తమైంది. హనుమకొండ బాలసముద్రంలో కాళోజీ కళాక్షేత్రం, హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేటు, ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల సభాస్థలి, కాజీపేట నుంచి హనుమకొండ వరకు ప్రధాన రహదారులకు మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు ఫాగింగ్ తదితర పనుల పురోగతిని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. సీఎం పర్యటన ముగిసే వరకు అన్ని విభాగాల వింగ్ అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులు నగరంలోనే ఉండాలని, సెలవులు లేవని కమిషనర్ ఆదేశించారు. వరంగల్ త్రినగరాల చుట్టూ ప్రతిపాదించిన ఇన్నర్ రింగురోడ్డు పొడిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఖమ్మం జాతీయ రహదారి నాయుడు పంపు కూడలి నుంచి ఖిలావరంగల్ కోట, స్తంభంపెల్లి శివారు మీదుగా నర్సంపేటరోడ్ జానిపీరీల నుంచి గొర్రెకుంట క్రాస్‌రోడ్, కీర్తినగర్ నుంచి ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ వరకు 8 కి.మీ. ఇన్నర్ రింగురోడ్డును పొడిగించారు. 200 అడుగుల రహదారి పనుల అంచనా వ్యయాన్ని రూ.50 కోట్ల నుంచి రూ.80 కోట్లకు పెంచారు. గతంలో సీఎం హామీల పథకం ద్వారా రూ.50 కోట్లు కేటాయించారు. ప్రస్తుత ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించింది.

## దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

మొదటి పేజీ తరువాయి...

స్పందించరు? అంటూ ప్రశ్నించారు. మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. సీఎం సోదరుడి కంపెనీ కోసమే ఇంతమంది గిరిజనులు బాధపెడుతున్నరని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లు బీజేపీ నాటకాలు ఆడుతుందని.. సీఎం నియోజకవర్గంలో జరుగుతున్న దమనకాండపై స్పందించాలని డిమాండ్ చేశారు. పేద గిరిజనుల బాధ రాహుల్‌గాంధీకి కనిపిస్తలేదా?.. లగచర్లపై అర్ధరాత్రి దమనకాండ బీజేపీకి కనబడడం లేదా? అంటూ నిలదీశారు. కొడంగల్‌లో 3వేల ఎకరాల్లో ఫార్మా విలేజీ కోసం సీఎం నిర్ణయించారని.. రైతులకు నోటీసులు ఇచ్చి.. వాటిని తిరస్కరించిన వారిని బెదిరిస్తున్నారన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది.. రాహుల్ ఇప్పటికైనా స్పందించాలని.. రైతులతో చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకురావడం లేదన్నారు. ఫార్మా సిటీ కోసం మా హయాంలో 14వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నారని.. తమ హయాంలో ఆ రైతులందరినీ ఒప్పించి భూములను సేకరించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని.. మా బీఆర్ఎస్ నేతలందరూ జాతీయ మానవహక్కుల, మహిళా హక్కుల కమిషన్‌ను కలిశారన్నారు. ఎస్టీ హక్కుల కమిషన్ సైతం కలిసి లగచర్ల దమనకాండ వివరించారన్నారు. సీఎం నియోజకవర్గంలో తొమ్మిది నెలలుగా గొడవలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఎకరానికి రూ.60-రూ.70లక్షల విలువైన భూమికి రూ.10లక్షలు ఇస్తామంటున్నారని.. లగచర్ల అర్ధరాత్రి మహిళలనీ చూడకుండా దాడులు చేశారన్నారన్నారు. గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారని.. మణిపూర్ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ కొడంగల్ దమనకాండపై ఎందుకు మాట్లాడరు ? మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ సైతం స్పందించాలని డిమాండ్ చేశారు.

## మహారాష్ట్రను దోచుకునేందుకు పెద్ద ప్లాన్

మొదటి పేజీ తరువాయి...

గులామయ్యారన్నారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహుల్కైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. 12 కోట్ల మహారాష్ట్ర ప్రజలకు తాను విజ్ఞప్తి చేస్తున్నానని, ఇది ఎన్నిక కాదని, ధర్మయుద్ధమని అన్నారు. ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి (ఎంవీఏ) ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ లో విభేదాలంటూ వాట్సాప్ యూనివర్సిటీలో బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. హిమాచల్ ప్రదేశ్‌లో 95 శాతానికిపైగా ప్రజలు హిందువులు.. వారు బీజేపీకి ఓటు వేయలేదని అన్నారు. మహారాష్ట్ర ప్రజలు కూడా కాంగ్రెస్ ను ఆదరిస్తారనే సంపూర్ణ విశ్వాసం తనకు ఉందని చెప్పారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణెలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. 16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు? ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నించారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారు? అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం.. అవసరమైతే వారి విమాన ఖర్చులు మేమే భరిస్తామన్నారు. మేము 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం? ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎల్బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించా అన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయణించే అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ.400 కే గ్యాస్ సిలిండర్..స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్‌ను రూ.1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం? 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. స్వాతంత్యం÷%-%ర వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిరది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని తెలంగాణలో మేం రూ.10 లక్షలకు పెంచాం.పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. మా గ్యారంటీలు కచ్చితమైన గ్యారంటీలు.. మోదీ గ్యారంటీలు కాదు.. భారతీయ జుటా పార్టీ గ్యారంటీలు కాదన్నారు. తెలంగాణ ఇస్తానని సోనియా హామి ఇచ్చారు.

## ఫార్మా కంపెనీలపై సీఎంకు ఎందుకంత ప్రేమ

మొదటి పేజీ తరువాయి...

భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని తెలిపారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని పేర్కొన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను వదిలేసి మిగతా వాళ్లను అరెస్ట్ చేశారని అన్నారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్లను కలిసి మాట్లాడితే బాగుండేదని అన్నారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్టు కాదని స్పష్టం చేశారు. సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని తెలిపారు. మీరు సీఎం అయితే మా నియోజకవర్గం బాగుంటుందని అనుకుంటే మీరు జనాలపై కక్ష కట్టారన్నారు. సీఎంకు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని నిలదీశారు. ఓటేసి గెలిపించిన జనాల కాంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. సీఎం కొడంగల్ వాసులు కాదు వలస వచ్చారని డీకే అరుణ తెలిపారు. మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే లగచర్ల బాధితులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంథాలు వద్దని.. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యమని అన్నారు. గర్భిణీ స్త్రీ అని చూడకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. సీఎం రేవంత్ అహంకారం వీడాలని.. ఒప్పించి భూములు తీసుకోవాలని సూచించారు.

## మా భూములను వదిలేయాలి

మొదటి పేజీ తరువాయి...

9 నెలలుగా చాలా ధర్నాలు చేస్తున్నామి లగచర్ల బాధితులు తెలిపారు. మేము ధర్నాలు చేసినప్పుడు సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి, కలెక్టర్ సహా ఏ అధికారి రాలేదు.. కానీ మొన్న మాత్రం కలెక్టర్ సాధారణ దుస్తుల్లో పోలీసు సెక్యురిటీ లేకుండా వచ్చారని పేర్కొన్నారు. దీంతో కొంతమంది పిల్లలు తెలియకుండా దాడి చేశారని చెప్పారు. ఆ దాడిని సాకుగా చూపి అర్ధరాత్రి500 మంది పోలీసులు వచ్చి, కరెంట్ బంద్ చేసి తమపై దౌర్జన్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కుతిక పిసికి, కళ్లకు బట్టలు కట్టి, ఇష్టానుసారం బూతులు తిడుతూ కొట్టారని కన్నీళ్లు పెట్టుకున్నారు. మగవాళ్లందరనీ అరెస్ట్ చేశారని.. మిగిలిన మగవాళ్లు ఊరు వదిలి పారిపోయారని తెలిపారు.మా భూములు ఎట్టిపరిస్థితుల్లో ఇవ్వమని లగచర్ల బాధితులు స్పష్టం చేశారు. తమ భూములను వదిలేయాలని.. తమ వారిని వదిలేయాలని కోరారు. తమకు ఉన్న మొత్తం భూమిని తీసుకుంటా అంటే ఎలా బతకాలని ప్రశ్నించారు. ఎప్పుడు పోలీసులు వచ్చి ఏం చేస్తారోనని.. ఇంట్లో ఉండాలంటేనే భయం వేస్తోందని చెప్పారు. తమ ఇంట్లో ఉన్న మగవాళ్లందరినీ తీసుకెళ్లారని ఎనిమిది రోజులుగా తమ పిల్లలు ఎక్కడున్నారో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మేము చాలా బాగా బతికామని.. గత 9 నెలలుగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. తమమా ప్రాణాలు పోయినా సరే ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిని కలిసేందుకు వెళ్తే తమను బెదిరించి పంపించారని చెప్పారు.

## ఆ ఇద్దరు తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించారు.. కిషన్ రెడ్డి ఫైర్

మొదటి పేజీ తరువాయి...

ఎన్నికల తేదీలు ఖరారు అవుతాయని తెలిపారు. వచ్చే నాలుగేళ్లు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో ఉంటూ పోరాడాలన్నారు. బీఆర్ఎస్ లాగానే కాంగ్రెస్ వ్యవహరిస్తుంది.. రెండింటికీ తేడా లేదా? అని ప్రశ్నించారు. అదే అవినీతి, అదే గాలిమాటలు ప్రజలు విసిగిపోతున్నారని అన్నారు. వ్యక్తులను విమర్శించడమే రాజకీయం అనుకుంటే తెలంగాణకు ఇబ్బంది అని సూచించారు. సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత దిగజారుడు రాజకీయాలను తెలంగాణ సమాజం యాక్సెప్ట్ చేయదన్నారు. జుగుప్స కరంగా, రాజకీయాలంటే అసహ్యించుకునే విధంగా మాట్లాడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ శుద్ధ పూస లెక్క మాట్లాడుతుంది ఏమీ చేశారు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి యే మొఖం పెట్టుకుని వెళ్తున్నారు. సిగ్గుండాలి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో తెలంగాణ కాంగ్రెస్ ఇస్తున్న యాడ్ లని చూస్తుంటే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్ధాలు అని కీలక వ్యాఖ్యలు చేశారు. నేను ఎవరికీ గులాం ని కాదు భారతీయులకు గులాంని అన్నారు. ఇటలీ దేశం నుండి వచ్చిన నేతకు మీరు గులాం అన్నారు. తెలంగాణకు విమోచన చేసిన సర్దార్ పటేల్ పుట్టిన గడ్డకు గుజరాత్ కి గులాంనే అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన గుజరాత్ గడ్డకి నేను గులాంను అన్నారు. ఇప్పటి వరకు రైతుల రుణమాఫీ చేయలేదన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తానన్న హామీలు 340 రోజులు అవుతున్న చేయలేదన్నారు. ఉపన్యాసాలు ఇచ్చేటప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి తెలియదా రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. పెన్షన్ ఒక రూపాయి పెంచలేదు ఒక్కరికి కొత్తగా పెన్షన్ ఇవ్వలేదన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 3 పరీక్షలు



పరీక్ష కేంద్రానికి వెళ్లే ముందు అభ్యర్థిని తనిఖీ చేస్తున్న పోలీసులు..



మహిళా అభ్యర్థిని తనిఖీ చేస్తున్న పోలీసులు ..



పరీక్ష రాయటానికి వెళ్తున్న మహిళ అభ్యర్థి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18(ప్రభాత ఉదయం) రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్ - 3 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం జిల్లా వ్యాప్తంగా 25 పరీక్ష కేంద్రాలలో మొత్తం 8,750 మంది అభ్యర్థులకు గాను, 4,756 మంది అభ్యర్థులు హాజరు కాగా, 3,814 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని జిల్లా అధికారుకు వివరించారు. సగటున 55.49 శాతం హాజరు నమోదయ్యిందని జిల్లా అధికారులు అన్నారు.

# అణచివేత పీడనకు వ్యతిరేకంగా పోరాటాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18(ప్రభాత ఉదయం) బిజెపి అనుసరిస్తున్న కుల అణచివేత, దోపిడీ పీడన కు వ్యతిరేకంగా దళితులను సమీకరించి పోరాటాలు ఉధృతం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (KVPS) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వాల్మీకి కమ్యూనిటీ హాల్లో జరిగిన KVPS జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన బిజెపి పాలన మొత్తం దళితులను అణచివేసి వారిని దోపిడీ పీడనకు గురిచేసి బానిసత్వం లోకి నెట్టివేసే విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు. బిజెపి తన మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో దళితులపై నిరంతరం దాడులు చేస్తూ అంటరానితనం వివక్షతను పెంచి పోషిస్తూ దళిత జాతిని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అణచి వేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విఘాతం కలిగిస్తూ లౌకికత్వ భావనకు తూట్లు పొడుస్తున్నదని విమర్శించారు., విద్యా సంస్థలలో ప్రభుత్వ విభాగాలలో రిజర్వేషన్లకు కోత విధించి దళిత జాతిని మరింత అణచివేస్తున్నదని విమర్శించారు. దళిత జాతి ఐక్యంగా ఉండి బిజెపి మతోన్మాద విధానాలను సంఘటితంగా ప్రతిఘటించాలన్నారు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాలు భూమిని పంపిణీ చేయాలని, కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని,దళిత వాడలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని దళిత మహిళల ఆర్థిక




సాధికారత కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కెవిపిఎస్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షుడిగా పరంజ్యోతి, ఉపాధ్యక్షులుగా మరెన్న విజయ్ కుమార్, సవరన్న, జిల్లా కార్యదర్శి గా కరెప్ప సహాయ కార్యదర్శులుగా జి రాజు, ఆంజనేయులు వెంకటస్వామి, రమేష్, జిల్లా కమిటీ సభ్యులు గా మద్దిలేటి నాగరాజు, రాజు, మహేష్, ప్రభు దాస్, సుధాకర్, ఆంజనేయులు, స్వామి ఉదయ్, యువరాజు, ఉదయ కుమార్ లను 22 మంది తో కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఏ.వెంకటస్వామి వివి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్ కేతిరెడ్డి పల్లెలో జెడ్‌పిహెచ్ఎస్‌లో స్వయం పరిపాలనలో పాత్ర పోషించిన విద్యార్థులు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మొయినాబాద్, నవంబర్ 18(ప్రభాత ఉదయం) మొయినాబాద్ మండలంలోని కేతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పదవ తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు కే. నరసింహులు, ఏ. సత్యమాధవి , జి.చంద్రశేఖర్ , ఎల్. వెంకట్ రెడ్డి , సిహెచ్. మంజుల , బి. రాజయ్య , టి. దిలీప్ ల సలహాల సూచనలు మేరకు పదవ తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించిన కే. పూజిత, విద్యాశాఖ మంత్రిగా ముబిన్, కలెక్టర్ ఎస్ పూజ, డీఈవోగా నందిత, మండల విద్యాధికారి గా ఏ వర్షిత, ఇతర సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.



కుస్తీ పోటీలలో విజేతలు

## ఆర్భాటంగా ముగిసిన దంగల్

### టైటిల్ విజేతగా సుస్మిత్ పైల్వాన్

రాజేంద్రనగర్, నవంబరు 18(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ రాంబాగ్ మైదానం కేంద్రంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీలు ఆదివారం అట్టహాసంగా ముగిసాయి. ఈ ఆరవ కుస్తీ పోటీలలో టైటిల్ బహుమతిని సుస్మిత్ పహిల్వాన్ కైవసం చేసుకున్నారు. రెండవ విజేతగాసాకేత్ పహెల్వాన్, మూడవ బహుమతి మహేందర్ విజేతలుగా నిలిచారు. బాలకేసరి విజేతగా సాయి దర్శన్ యాదవ్, మూడవ బహుమతి గౌరవ్ గెలుపొందారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డిలు విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.కార్తీక ఉమెన్ కేసరి విజేతగా నిలిచారు.ఈ కుస్తీ పోటీల కమిటీ చైర్మన్ బిజెపి చేవెళ్ల పార్లమెంట్ ఇన్ ఛార్జ్ నారగూడం మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌరిగే రాజు పైల్వాన్ లో అధ్యక్షతన కమిటీ సభ్యులు, విజయ్ రౌత్, రంగారెడ్డి జిల్లా రెజ్లింగ్ అధ్యక్షులుయాదయ్య ముదిరాజ్,సంతోష్ పైల్వాన్,బోట్రాజ్ పైల్వాన్,అభిమన్యు పైల్వాన్,సీనియర్ జర్నలిస్ట్ మేడం మధుసూదన్, ఆ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, నల్లింగ్ రమేష్, ఎస్.జయానంద్ రెడ్డి,భాస్కర్ గౌడ్, కౌలన్ జైపాల్ రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.



పోటీలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



జలమండలి ఎండి అశోక్ రెడ్డికి చర్లపల్లి డివిజన్‌లో మంచినీటి సమస్యను వివరిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## చర్లపల్లి డివిజన్‌లో మంచినీటి సమస్య పరిష్కరించండి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, నవంబర్ 18(ప్రభాత ఉదయం) చర్లపల్లి డివిజన్ పరిధిలో మంచినీటి సమస్య పరిష్కరించాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసి కోరారు. సోమవారం ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో చర్లపల్లి డివిజన్ లో పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని కలసి కోరారు. అందుకు జలమండలి ఎండి అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి చర్లపల్లి డివిజన్‌లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ని కలసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# ఆలయం పక్కన భారీ శబ్దంతో పేలుడు

### పూజారికి తీవ్ర గాయాలు.. పేలుడుకు గల కారణాలు వెతుకుతున్న పోలీసులు.. లక్ష్మీగూడలో ఘటన



సంఘటన స్థలంలో పరిశీలిస్తున్న ఏసీపీ శ్రీనివాస్, ఇన్ స్పెక్టర్ నరేందర్



పేలుడులో తీవ్ర గాయాల పాలైన వ్యక్తి

రాజేంద్రనగర్, నవంబర్ 18(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మీగూడలో పేలుడు ఘటన కలకలం రేపింది. మైలార్‌దేవ్‌పల్లి శ్రీ శ్రీ యాదేమాత మందిరం వద్ద పిచ్చి మొక్కలు,గడ్డి తొలగించే క్రమంలో భారీ శబ్దంతో పేలుడు సంభవించిన సంఘటన సోమవారం మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఈ ఘటనతో షాక్ తిన్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఏసీపి శ్రీనివాస్,సీఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. రామాంతపూర్ ప్రాంతానికి చెందిన సుగుణరామ్ (55) గత పది సంవత్సరాలుగా లక్ష్మీగూడ(మార్వాడి సమాజ్ )రాజస్థాన్ ప్రజాప్రతి శ్రీ శ్రీ యాదేమాత మందిరంలో పూజారిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. సోమవారం ఉదయం పూజ కార్యక్రమాల అనంతరం కాళిగా ఉన్న సమయంలో దేవాలయం ప్రధాన రహదారి ఫుట్ పాత్ పై పిచ్చి మొక్కలు,గడ్డి ఎపుగా పెరగడంతో వాటి తొలగించడానికి పారతో చదును చేసే క్రమంలో ఒక్కసారిగా అక్కడ ఉన్న పేలుడు పదార్థం భారీ శబ్దంతో పేలింది.ఈ క్రమంలో ఆ పూజారికి కళ్ళకు,తలకు తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు శబ్దానికి చుట్టుప్రక్కల వారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.గాయాలతో రోడ్డుపై పడిఉన్న పూజారిని స్థానికులు లేపి కూర్చోబెట్టారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలనికి చేరుకున్న రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్,సీఐ నరేందర్ గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.క్లూస్ టీమ్ ను రంగంలోకి దింపి పేలుడుకు గల కారణాలు తెలుసుకునే పనిలో పడ్డారు.ఈ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### నేడు రాజేంద్రనగర్, శివరాంపల్లి, హిమాయత్ సాగర్, షాపూర్‌లలో

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/బండ్లగూడ/షాపూర్, నవంబర్ 18(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్తు సెక్షన్ పరిధిలోని గ్రే హ్యాండ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమ్మత్రా నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్ ఐ ఆర్ డి, గ్రే హ్యాండ్స్, మాణిక్యమ్మ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, తహసిల్దార్ కార్యాలయం, ఈ సేవ, రిజిస్ట్రేషన్ ఆఫీస్ పరిసర ప్రాంతాలు, బుద్వేల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు టీచర్స్ కాలనీ, డేవిడ్ ట్రాన్స్ఫార్మర్, మెథడిస్ట్ చర్చ్, ఇందిరా నగర్, యాదవ బస్తీ ప్రాంతాలు, ఎన్‌ఐఆర్ డి విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రే హాండ్స్, ఎన్‌ఐఆర్డీ, ఆర్ టి పి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఆయన వినియోగదారులను కోరారు.

**శివరాంపల్లి లో...**

శివరాంపల్లి భవాని కాలనీ ప్రావిడెంట్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం మంగళవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆదర్శనగర్, మంజుభార్,



ఆరంఘర్ పిస్తా హౌస్, కింగ్స్ సరెన్య, లక్ష్మీనారాయణ విల్లాస్, మెట్రో కన్వెన్షన్ ప్రాంతాలు, భవాని కాలనీ ప్రేమావతి పేట పిల్లర్ నంబర్ 285 ప్రాంతాలలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్ తెలిపారు.

**షాపూర్ సెక్షన్ లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు షాపూర్, గండిగూడ, గాన్సీ మియా గూడ, మదనపల్లి, అలీ కాల్ తాండ, గండిగూడ, ఆటోనగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు.

**హిమాయత్ సాగర్ సెక్షన్ లో...**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పీరం చెరువు విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమత్తు ల నిమిత్తం స్నేహిత హిల్స్ ఫేస్-1,2, రాయల్ ఓక్ ఫర్నిచర్, ఇండియన్ పబ్లిక్ స్కూల్, స్టోన్ ఏజ్ అపార్ట్మెంట్, బ్రోడ్ వే హోటల్ ప్రాంతాలలో మంగళవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, భాగ్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో పావని పటేల్, రఘురాం నగర్ కాలనీ, రాధానగర్, నర్సారెడ్డి కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించారని ఆయన కోరారు.

# భక్తి శ్రద్ధలతో భక్త కనకదాసు జయంతి ఉత్సవాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18(ప్రభాత ఉదయం) భక్త కనకదాసు జయంతి సందర్భంగా సోమవారం ధరూర్, ఓబులోనిపల్లి, నెట్టెంపాడు, కె.టి.దొడ్డి మండలంలోని సుల్తాన్ పురం, చింతలకుంట, గట్టు మండలంలోని రాయపురం,ఆరగిద్ధ, మల్దకల్ మండలం ఉలిగేపల్లి , గద్వాల జిల్లా కేంద్రంలో భక్త కనకదాసు జయంతి ఉత్సవాలు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కనకదాసు చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ...భక్త కనకదాసు గొప్ప భక్తుడు, తత్వవేత్త, అనేక సంకీర్తనలు రాసిన మహా మేధావి, తన భక్తితో సైతం శ్రీకృష్ణుని ప్రత్యక్షం చేయించుకున్న కవి, నేను అనే అహాన్ని వదిలి మనము అనే సమానత్వంతో ముందుకు సాగాలని చెప్పినటువంటి మహానీయుడని ఆయన సేవలను కొనియాడారు. తన సంకీర్తనల ద్వారా శ్రీకృష్ణున్ని మెప్పించిన మహా భక్తుడని, కర్నాటకలోని ఉడిపి గ్రామంలో భక్త కనకదాసు భక్తికి మెచ్చి శ్రీకృష్ణుడు వెనుక నుండి తిరిగి దర్శనం ఇచ్చారని ఆయన మాట్లాడారు. భక్త కనకదాసు మార్గాన ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని భక్త కనకదాసు జయంతి సందర్భంగా జోగులాంబ గద్వాల గద్వాల జిల్లా ప్రజలకు, కులస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్



బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, వెంకట్రాములు,గట్టు, మల్దకల్, ధరూర్ మండలాల అధ్యక్షులు బలరాం నాయుడు, విష్ణు, నెట్టెంపాడు గోవిందు,మండల ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు,ప్రేమ్ రాజ్, వీరితో పాటు గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, కె.టి. దొడ్డి మండల నాయకులు విజయ్,భీమన్ గౌడ్, జ్ఞానేశ్వర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యంగా ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు

**ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జననం**

**అనంత హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ అశ్విని పర్యవేక్షణ లో జాగ్రత్తలు తీసుకున్న గర్భిణి**

**ఆరోగ్యంగా ముగ్గురు శిశువులు: డాక్టర్ అశ్విని**

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంలో ఒకే కాన్పులో ఓ గర్భిణి ముగ్గురు శిశువులకు జన్మనిచ్చింది. వివరాలకు వెళ్లితే.... గద్వాల పట్టణం వడ్డెవీదికి చెందిన జయశ్రీ, నరేష్ లకు 2020లో వివాహం అయింది. 2022 మొదటి కాన్పులో ఆమె ఒక పాపకు జన్మించింది. రెండోసారి గర్భం దాల్చాక వైద్య పరీక్షల్లో మూడు గర్భస్థ పిండాలు ఉన్నట్లు అనంత హాస్పిటల్ గైనకాలజీ డాక్టర్ అశ్విని చెప్పడంతో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వచ్చారు. ఆమెకు పురుటి నొప్పులు రావడంతో సోమవారం గద్వాల పట్టణంలోని అనంత ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. సోమవారం ఆమెకు సిజేరియన్ ద్వారా కాన్పు చేశారు. ప్రసవంలో ఒక ఆడ, ఇద్దరు మగశిశువులు జన్మించారు. తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నట్లు గైనకాలజి డాక్టర్ అశ్విని తెలిపారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉండటంతో.. అనంత హాస్పిటల్ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు. గైనకాలజి డాక్టర్ అశ్విని మాట్లాడుతూ..హాస్పిటల్ లో మొదటి సారి ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించడం.. తల్లీబిడ్డలు క్షేమంగా ఉండటం సంతోషకరమన్నారు. కాన్పుకు సంబంధించి శస్త్ర చికిత్సలో సహకరించిన డాక్టర్ వినిషారెడ్డి, డాక్టర్ బిందు సాగర్ లకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.



# మహారాష్ట్రలో బీజేపీ కూటమి విజయం ఖాయం: వడ్డే చంద్రయ్య

శంషాబాద్,నవంబర్ 18( ప్రభాత ఉదయం) బుధవారం జరగనున్న మహారాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కూటమి ఘన విజయం సాధించబోతుందని రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి. ముచ్చింతల మాజీ సర్పంచ్ వడ్డే చంద్రయ్య బీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని మహా వికాస్ ఇతి కూటమి ని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించబోతున్నానని అన్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఆర్థిక అభివృద్ధి ప్రజలు గమనిస్తున్నారని చంద్రయ్య పేర్కొన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు గగోలు పెట్టినప్పటికీ హర్యానాలో మాదిరిగా మహారాష్ట్రలో కూడా బిజెపి కూటమి ఊహించని విధంగా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నదని అన్నారు. విజ్ఞులైన మహారాష్ట్ర ప్రజలు బిజెపి ని గెలిపించి మహారాష్ట్రలో సరికొత్త చరిత్రను లిఖించబోతున్నారని చంద్రయ్య ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని 288 సీట్లకు గాను 200 సీట్లతో బిజెపి కూటమి అధికారంలోకి రాబోతున్నదని జోష్యం చెప్పారు.

# ఎన్నారై, సెల్ఫ్ ఫైనాన్సు కోటాలో పశు వైద్య విద్య

**(B.V.Sc&A.H)లో సీట్ల లభ్యత**

రాజేంద్రనగర్, నవంబర్18(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్లోని పీ వీ నరసింహా రావు పశువైద్య విశ్వవిద్యాలయ పరిధిలోనీ రాజేంద్రనగర్, కోరుట్ల పశు వైద్య కళాశాలలో పశు వైద్య విద్య (B.V.Sc&A.H)లో ఎన్నారై, సెల్ఫ్ ఫైనాన్సు కోటా క్రింద 7 సీట్లు కలవని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర ఒక ప్రకటన లో తెలిపారు . రాజేంద్రనగర్ కళశాలలో 1 ఎన్నారై, 1 సెల్ఫ్ ఫైనాన్సు సీట్లు, కోరుట్ల కళాశాలలో 3 ఎన్నారై, 2 సెల్ఫ్ ఫైనాన్సు సీట్లు కలవని తెలిపారు. పశు వైద్య విద్య అభ్యసించిన విద్యార్థులకు భారత దేశంలోనే కాకుండా విదేశాలలో ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ప్రవేశ అర్హత, రుసుము తదితర వివరాలను విశ్వవిద్యాలయ వెబ్ సైట్ http://tsvu.nic.in లో తెలుసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు రాజేంద్రనగర్ లో గల విశ్వవిద్యాలయ పరిపాలన భవనానికి, దరఖాస్తు ఫారం,, దరఖాస్తు రుసుము ధృవీకరణ సెర్టిఫిక్కు, కళాశాల ఫీజు డిమాండ్ డ్రాఫ్టితో ఈనెల 25 తేదీన నేరుగా హాజరు కావాలని ఆయన సూచించారు.

# తన పొలంలో గొర్రెల మందను తీసుకవెళ్లొదంటూ అడ్డుకున్న వ్యక్తిపై దాడి

**చికిత్స పొందుతూ వ్యక్తి మృతి**

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18(ప్రభాత ఉదయం)తన పొలంలో గొర్రెల మందను దాటియొద్దంటూ అడ్డుకున్న ఓ వ్యక్తిపై దాడికి పాల్పడగా గాయపడిన ఆ వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. గద్వాల సీఐ టంగుటూరి శ్రీను తెలిపిన వివరాల ప్రకారం. గట్టు మండలం ఆరగిద్ద గ్రామానికి చెందిన హరిజన్ కుంటన్న, మల్లన్న(58) ఇద్దరు అన్నదమ్ములు. వీరిద్దరికి తప్పెట్ల మొర్సు గ్రామ శివారులో వ్యవసాయ పొలం కలదు. ఈనెల 15వ తేదీనల హరిజన్ కుంటన్న అనే వ్యక్తి తన పొలంలో మేపడానికి గొర్రెల మందను తీసుకవెళ్తుండగా అక్కడే తన వ్యవసాయపొలంలో పని చేస్తున్న మల్లన్న అడ్డుకున్నాడు. తన పొలం మీదుగా గొర్రెల మందను తీసుకెళ్లవద్దని కుంటన్నతో మల్లన వాగ్వివాదానికి దిగడంతో...కుంటన్న తో పాటు అతని కుమారులు హుస్సేన్, తిమ్మప్పలు మల్లన్న పై (58) దాడికి పాల్పడారు. ఈ దాడిలో మల్లన్న తీవ్రంగా గాయపడ్డాడు. అడ్డు వచ్చిన మల్లన్న కుమారుడు సంజీవ పై కూడా దాడి పాల్పడారు. గాయపడిన వారిని చికిత్స కోసం గద్వాల ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం మల్లన్నను కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మల్లన్న సోమవారం మృతి చెందాడు. మల్లన్న కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు గద్వాల సీఐ వెల్లడించారు.



# కోటిలింగేశ్వర ఆలయంలో ప్రారంభమైన పంచలోహ విగ్రహాల ప్రతిష్ఠాపన

కొత్తకోట, నవంబర్ 18(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో నూతనంగా నిర్మించిన ధ్యానమందిరంలో కోటిలింగాల ప్రతిష్టలో బాగంగా నవరత్నాలంకృత పంచలోహ శివలింగం, పాదరస శివలింగంతో పాటు పంచలోహ గణపతి, దక్షిణామూర్తి, స్వర్ణాకార్షణభైరవమూర్తి, నందీశ్వరుని విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు సోమవారం వేదమూర్తుల వేదమంత్రాలతో భక్తజనుల మధ్య ప్రారంభమైంది. మొదట ఆలయ ధర్మకర్త రుమాళ్ళమహేశ్వర్, ఆలయ ప్రధాన కార్యదర్శి రుమాళ్ళశేఖర్, ఆలయ కోశాధికారి రుమాళ్ళవిశ్వనాథ్ల ఆలయ నిర్వాహకులు రుమాళ్ళజగధీశ్వర్, ఆదోని వీరశైవ ఆగమ పాఠశాల అధ్యాపకులు జగదీశ్వర్ స్వామి, ఆలయ అర్చకులు జగదీష్ స్వామి అనిల్ స్వామి లు జ్యోతి ప్రజ్వలన చేసి మండపారాధన, గణపతి గౌరి పూజలు, స్వస్తి పుణ్యాహవాచనం, నవగ్రహ అష్టదిక్పాలకుల ఆవాహనం, శివుడు నంది గణపతి కలశ ప్రాణప్రతిష్ట చేసి పూజలు ప్రారంభించారు. అనంతరం హెూమానికి అగ్ని ప్రతిష్టాపన జరిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుండి రుద్రహెూమంతో పాటు సర్వదేవతా మూర్తుల హెూమాలు జరుగును. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ వుంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. 20 వ తేదీ ఉదయం 9 గంటల నుండి కర్ణాటక రాష్ట్ర రాయచూరు జిల్లా గబ్బురు మఠాధీశ్వరులు, నేరేడుగం మఠాధీశ్వరుల ఆధ్వర్యంలో విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరుగును. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ వుంటుంది. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



పూజలు చేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

# ఏసీబీ దాడిలో నగదుతో పట్టుబడిన పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావు

**ఏసీబీ దాడుల్లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ పంచాయతీరాజ్ ఏఇ**



గద్వాల నవంబర్ 18(ప్రభాత ఉదయం) మైనార్టీ కమిటీ హాల్ బిల్లులు చెల్లింపు కోసం కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటున్న పంచాయతీరాజ్ ఏఇ ని సోమవారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బిల్లులు పాస్ చేయడానికి రూ.50వేలు ఇస్తేనే చేస్తానని లంచం డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ లు ఆ ఏఇ ని అవినీతి నిరోధక అధికారులకు పట్టించారు. ఏసీబీ డీఎస్పీ కృష్ణయ్య గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఇటిక్యాల మండలంలోని రాజశ్రీ గార్లపాడు గ్రామంలో రూ.35 లక్షల నిధులతో మైనార్టీ కమిటీ హాల్ నిర్మాణ పనులు కాంట్రాక్టర్లు మహ్మద్ హుస్సేన్, జగదీశ్వర్ రెడ్డి, లాలు లక్ష్మీనారాయణలు చేపట్టారు. పనులు పూర్తయి ఆరు నెలలు గడుస్తున్నా బిల్లులు కాకపోవడంతో పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావుని కాంట్రాక్టర్లు ఎన్నోసార్లు బతిమాలిన బిల్లులు పాస్ చేయాలంటే లక్ష రూపాయలు ఇస్తే తప్ప చేయనని ఏఇ పాండురంగారావు మొండికేశాడు. దీంతో చేసేదేం లేక కాంట్రాక్టర్ లు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బిల్లుల కోసం రూ.50,000 ఇస్తామని ఒప్పందం చేసుకోవడంతో.. సోమవారం యథావిధిగా ఏఇ పాండురంగారావుకి కాంట్రాక్టర్లు ఫోన్ చేసి డబ్బులు ఎక్కడ ఇవ్వాలని అడిగగా... ఎర్రవల్లి చౌరస్తాలో ఓ షాపు నందు ఇవ్వాలని చెప్పడంతో .రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఏఇ పాండు రంగారావుకు కాంట్రాక్టర్ లు రూ.50,000 ఇస్తుండగా రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఏఇని అదుపులోకి తీసుకున్నారు.

# ఘనంగా దూడల వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు

శంషాబాద్, నవంబర్ 18(ప్రభాత ఉదయం) నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్యన ఆయన పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు . పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలు టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. నాల్గవ వార్డు కౌన్సిలర్ జహంగీర్ ఖాన్ శాలువా పూలమాలలతో సన్మానించారు. సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలను మహేందర్ రెడ్డి. కౌన్సిలర్లు దేవరంపల్లి పుష్పలత బుచ్చిరెడ్డి. పగుడాల లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్ . మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మంచర్ల మమత శ్రీనివాస్.పార్టీ నాయకులు. ఇర్ఫాన్ ఖాన్. కర్ణం జ్ఞానేశ్వర్ యాదవ్. సిద్ధాంతి కృష్ణ ముదిరాజ్. జీ వై ప్రభాకర్. చలివేంద్రి వెంకట్ రెడ్డి. చిన్నగండు రాజేందర్. బాసిత్. షాకీర్. దేవులపల్లి విటల్ గౌడ్.. సంతోష్ గౌడ్. తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



దూడల వెంకటేష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.